01ATP12F_01ATP12F.qxd 12-12-2024 PM 11:15 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 13 డిశంబర్ 2024 పేజీలు : 04

రైతు బాంధవుడు చంద్రబాబునాయుడు-రైతు ద్రోహి జగన్‌రెడ్డి

- జగన్ ఉనికి కాపాడుకోవడానికే రైతుల పేరిట కొత్త డ్రామా

- టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

జగన్ రెడ్డి తన పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి, తనపై వస్తున్న ఆరోపణలను డైవర్ట్ చేయడానికే ఇప్పుడు రైతుల మేలు కోసం అంటూ ధర్నాలకు పిలుపునిచ్చారని వీళ్ల కల్లిబొల్లి మాటలను రైతులు, జిల్లా ప్రజలు నమ్మరని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యేబండారుశ్రావణిశ్రీ, ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, కేశవరెడ్డి, సీనియర్ నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డిలు సంయుక్తంగా ఖండించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆంధ్రఅంటేదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ అని పేరు. అలాంటి పచ్చని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ విధానాల కారణంగా గత ఐదేళ్లలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. జగన్‌రెడ్డి రైతు సంక్షేమంపై కనీస దృష్టి పెట్టలేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత వ్యవసాయాన్ని ఇంతగా విస్మరించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ వైసిపి ప్రభుత్వమే అన్నారు. రైతు భరోసా అంటూ ఏడాదికి 7500 ఇచ్చి అన్ని పథకాలు, సబ్సిడిలు నిలిపివేసి, గిట్టుబాటు ధర లేకుండా చేసి మీ చావు మీరు చావండి అని రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన నాయకుడు మీ జగన్‌రెడ్డి అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రైతు వ్యతిరేక విధానలతో మన రాష్ట్రం రైతు ఆత్మహత్యల రాష్ట్రంగా మారిపోయిందని అన్నారు. జగన్ పాలనలో రుణభారంలో ఏపి నెంబర్ 1, దేశంలో ఎక్కువ అప్పులు ఉన్న రైతు కుటుంబాల్లో ఏపి ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 93.2 శాతం రైతు కుటుంబం అప్పుల్లో కూరుకుపోయాయి. టిడిపి హయాంలో కౌలు రైతులకు కూడా రుణమాఫీ చేయడంతోపాటు 7 లక్షల మందికి గుర్తింపు కారు ్డలు ఇచ్చామన్నారు. వైసీపీ హయాంలో ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా గుర్తింపు కార్డులకు మంజూరుకు మాత్రమే పరిమితం చేశారన్నారు. పంటల భీమా పథకం అస్తవ్యస్థం చేసి వరదలు, విపత్తుల సమయంలో రైతులకు అండగా నిలిచే పంటల భీమా కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం గందరగోళంగా మార్చి రైతులను ఆందోళనకు గురిచేసిందన్నారు. జగన్‌పాలనలో ధాన్యం సేకరణలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం మద్దతు ధర లభించలేదన్నారు. గత మీ ప్రభుత్వంలో ఈ సమయానికి లక్ష టన్నుల ధాన్యం సేకరిస్తే కూటమి ప్రభుత్వం ఈ సమయానికి 25 లక్షల టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. ధాన్యం సొమ్ము రైతులకు చెల్లించే విషయంలో మూడు నెలలు జాప్యం చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమా చేసి చూపించిందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు 1, 5 హామీలు అమలు పెట్టుబడి సాయం 25వేలకు పెంచాం, వ్యవసాయ అనుబంధ శాఖలకు, 43,402 కోట్లు బడ్జెట్ కేటాయింపు, రైతులకు ధాన్యం బకాయిలు 1674 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. సాగుదారుల హక్కు చట్టం 2024 తీసుకొచ్చిందన్నారు. ఈ పంట ద్వారా 21 జిల్లాల్లో పంట నష్టపోయిన 1.90 లక్షల మంది రైతులకు 284.56 కోట్ల జమా, అన్నదాత సుఖీభవ పథకానికి 4,500 కోట్ల నిధులు బడ్జెట్‌లో కేటాయించినట్లు వారు పేర్కొన్నారు.

అధికారిక సైనిక లాంఛనాలతో వీరజవాన్ వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు

-వీరజవాన్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

గాల్లో రౌండ్లను పేల్చుతున్న సైనికులు , వీరజవాన్ పార్థివదేహం వద్ద సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఈ నెల 9న జమ్మూ పూంచ్ సెక్టార్‌లో మన దేశ సరిహద్దు ప్రాంతంలో సైనిక విధుల్లో పహారా కాస్తూ తన తోటి 30 మంది సైనికుల ప్రాణాలను కాపాడి మైనింగ్ బ్లాస్ట్‌లో వీర మరణం పొందిన మనవీర జవాన్ ప్రకాశం జిల్లా రావిపాడు నివాసి వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు గురువారం తన భార్య,పిల్లలు నివాసం వుంటున్న నార్పలలో మృతుని తోటలో అధికారిక సైనిక లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. వందలాది మంది ప్రజలు, కుటుంబసభ్యులు, జిల్లా, డివిజన్, మండల అధికారులు, ఆర్మీ అధికారులు, తోటి సైనికులు, మాజీ సైనికులు అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. బెంగుళూరు విమానాశ్రయం నుండి మిలిటరీ అంబులెన్స్‌లో వి.సుబ్బయ్య పార్థివదేహాన్ని బుధవారం రాత్రి నార్పలకు తీసుకొచ్చారు. నార్పల క్రాస్ నుండి పోలీసు ఎస్కార్ట్‌తో ఎన్‌సిసి విద్యార్థులు, గ్రామస్తుల మధ్య ర్యాలీతో వీర జవాన్ సుబ్బయ్య పార్థివదేహాన్ని మృతుని ఇంటి వద్ద సైనికుల పహారాలో రాత్రంతా గురువారం ఉదయం వరకు సందర్శకుల దర్శనార్థం వుంచారు. గురువారం ఉదయం వీర జవాన్ కుటుంబం ఆచారం ప్రకారం మృతదేహం వద్ద కార్యక్రమాలు పూర్తి అయిన అనంతరం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆర్డీఒ కేశవనాయుడు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఆలం నరసానాయుడు, తదిరులు వీరజవాన్ పార్థివదేహం వద్ద పూలదండలు వుంచి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే వీర జవాన్ సుబ్బయ్య కుటుంబసభ్యులైన భార్య లీలావతి, మృతుని తల్లి గాలెమ్మ, పిల్లలు సాయి, లాస్యప్రియలను, సుబ్బయ్య అత్తామామలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, తదితరులు పరామర్శించి ఓదార్చి వారికి ప్రభుత్వంతరుపున అండగా వుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మిలటరీ వాహనంలో వీర జవాను సుబ్బయ్య అంతిమయాత్ర కొనసాగింది. మృతుని తోటలో వారి ఆచారం ప్రకారం అంతిమ సంస్కారాలు పూర్తన తరువాత మిలటరీ హానర్స్ ప్రకారం వీర జవాను తల్లి, ఎమ్మెల్యే, ఆర్మీ యూనిట్స్ అధికారులు, కుటుంబసభ్యులు వీరజవాన్ పార్థివదేహంపై పుష్పగుచ్చాలు వుంచి అంతిమ నివాళులు అర్పించారు. అనంతరం పార్థివదేహంపై కప్పి వుంచిన జాతీయ జెండాను తీసి సైనిక అధికారులు వీర జవాన్ తల్లి, భార్యకు ఉద్విగ్న పూర్వక వాతావరణంలో అందించారు. అనంతరం 14 మంది ఆర్మీ సైనికులు మూడు రౌండ్లు చొప్పున మొత్తం 52 రౌండ్లను గాల్లో పేల్చి అంత్యక్రియలు పూర్తి చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ఎస్ఐ సాగర్, పోలీసు అధికారులు, రాయలసీమ, ప్రకాశం, బళ్లారి జిల్లాల నుండి మాజీ సైనికులు, జిల్లా మాజీ సైనిక సంఘం తరుపున పి.విశ్వేశ్వరరావు, పెద్దిరెడ్డి, మిలిటరీ అధికారులు వందలాది మంది ప్రజలు వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇండియన్ ఆర్మీ తరుపున సికింద్రాబాద్ నుండి ఈఎంఈ రెజిమెంట్ లెఫ్టినెట్ కల్నల్ జాకబ్, 9 మద్రాస్, 26 ఆర్‌ఆర్, ఏఒసి, ఎన్‌సిసి రెజిమెంట్స్ ఆర్మీ అధికారులు, జవాన్లు, స్థానిక నాయకులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, వందల సంఖ్యలో స్థానిక ప్రజలు వీర జవాన్ అంత్యక్రియల్లో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి వీర జవాన్ సుబ్బయ్య అమర్ రహే అని నినాదాలు చేస్తూ అశ్రునయనాలతో సైనిక లాంఛనాలతో వీర జవాన్ సుబ్బయ్య కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

రాజకీయాలకు అతీతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు జరగాలి

- గ్రామాల్లో ఐక్యంగా చర్చించుకుని ఏకగ్రీవం అయ్యేలా చూడండి - సాగునీటి వనరుల బలోపేతం చేసే వారినే ఎన్నుకోవాలి - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గంలో ఈ నెల 14 నుంచి జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికలకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో 32 చెరువుల పరిధిలో సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అన్ని చోట్ల ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు గ్రామాల్లో రాజకీయ కక్షలను పెంచకూడదన్నారు. గ్రామస్తులంతా ఐక్యంగా చర్చించుకుని ఏకగ్రీవం చేసుకో వాలన్నారు. బలంకున్నా అనవసరంగా పోటీ చేసి, గ్రామాల్లో అలజడులు సృష్టించ వద్దన్నారు. ఆయకట్టు రైతులు కూడా ఈ విషయంలో ఆలోచిం చుకోవాలన్నారు. ముఖ్యంగా సాగునీటి వనరుల కోసం ఎవరైతే కృషి చేస్తారో వారినే ఎన్నుకోవాలన్నారు. ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా చూసుకో వాలని ఎమ్మెల్యే సునీత అన్నారు.

కొనసాగుతున్న పోలీసుల చర్యలు

- ఎస్పీ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

జిల్లా ఎస్పీ జగదీష్ , డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేస్తున్న పోలీసులు

అనంతపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం రోజూ పోలీసుల చర్యలుకొనసాగుతున్నాయి. గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 806 ఎం.వి కేసుల నమోదుచేశారు. ఓపెన్ డ్రింకింగ్ పై 70 కేసులు, డ్రంకన్ డ్రైవ్ కింద 16 కేసుల నమోదు చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు చేశారు. రోడ్డు నియ ంత్రణలో భాగంగా కొనసాగుతోన్న " ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమంజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు రోడ్డు ప్రమాదాల నియ ంత్రణ కోసం ప్రతిరోజు క్రమం తప్పకుండా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్త ంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిం చారు. రోజూ అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు జాతీయ, రాష్ట్రీయ రహదా రులపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి ఆ డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా. ..ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు... ఇలా ప్రతీ వాహనాన్ని చెక్ చేశారు. గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 806 ఎం.వి కేసుల నమోదు చేసి రూ. 1,78, 070/ ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 70, డ్రంకన్ డ్రైవ్ కేసులు 16 .ఏటిఎంల భద్రతలో భాగంగా 153 ఏటిఎం సెంటర్స్‌ను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయ ల్ 100 లేదా 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

నేడు రైతు సమస్యలపై వైసిపి ర్యాలీలు

- అనంతపురం, పుట్టపర్తిలో కార్యక్రమాలు - సన్నాహాల్లో నేతలు

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి.

వైసిపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్

అనంతపురం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి రాష్ట్రాప్తంగా అన్ని కొత్త జిల్లా కేంద్రాల్లో మొదటిసారి శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తోంది. రైతు సమస్యలపై ఉద్యమానికి సన్నాహాలు చేస్తోంది. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తదితర డిమాండ్లతో నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఉమ్మడి అనంతరం జిల్లాలో అనంతపురం, పుట్టపర్తిలో రైతు సమస్యలపై శుక్రవారం ఉదయం 10 గంటలకు ర్యాలీలు ప్రారంభించి ఆయా జిల్లా కలెక్టర్లకు నేతలు వినతి పత్రాలు ఇవ్వనున్నారు..

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, వైసిపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ వేరువేరుగా ఆ జిల్లా నేతలతో కలిసి రైతులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అనంతపురం జిల్లా సంబంధించి జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా సూర్య నగర్ రోడ్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ప్రదర్శనగా వెళ్లి జిల్లా కలెక్టర్ ను కలిసి డిమాండ్లతో కూడిన నిధి పత్రాన్ని అందజేయనున్నారు.. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా సంబంధించి పుట్టపర్తిలో వైసీపీ కార్యాలయం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వరకు భారీ ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కు డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించనున్నారు.. ఈ నేపథ్యంలో రెండు జిల్లాల్లో ఈ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఫోన్ల ద్వారా ఆయా నియోజకవర్గం, మండల నాయకులకు చెప్పి జన సమీకరణలో సన్నాహాలు చేస్తున్నారు.. 2019 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలు, రెండు ఎంపీ స్థానాల్లో హిందూపురం, ఉరవకొండ శాసనసభ స్థానం మినహా అన్నింటినీ ఒక సునామీల వైసీపీ విజయ డంకా మోగించింది. స్థానిక సంస్థలు,మున్సిపల్ ఎన్నికల్లో కూడా వైసిపి హవా కొనసాగింది.. అయితే 2024 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలను టిడిపి కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. గతం కంటే ఎక్కువ సునామి వచ్చి అన్ని స్థానాలు చేయించుకున్నారు.

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి పగ్గాలు తీసుకోగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవి పగ్గాలు తీసుకున్నారు. బిజెపి తరఫున ధర్మవరం ఎమ్మెల్యే గా గెలుపొందిన సత్యకుమార్ యాదవ్ కు రాష్ట్ర మంత్రివర్గంలో కీలక స్థానం కట్టబెట్టారు.. ఈ నేపథ్యంలో కూటమీ ఒకవైపు హామీలు దశలవారీగాఅమలు చేసుకుంటూ మరోవైపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసుకుంటూ వెళ్తోంది.. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని రైతు సమస్యలపై ప్రశ్నించేందుకు , ఒత్తిడి తెచ్చేందుకు వైసిపి ఆందోళనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శుక్రవారం అనంతపురం, పుట్టపర్తిలో ర్యాలీ లు జరగనున్నాయి.. వైసిపి మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఇతర సమన్వయకర్తలు, ఇతర నియోజకవర్గ, మండల నేతలు ఏ మేరకు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు అన్నది వేసి చూడాల్సిందే..

సీఎం కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతపురం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

సీఎం కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

వెలగపూడి ఏపీ సచివాలయంలోని ఫస్ట్ ఫ్లోర్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం రెండవ రోజు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు. ప్రభుత్వ విప్ కాలవ

గోడపత్రికలను విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొ న్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాయదుర్గం నియోజ కవర్గం అభి వృద్ధి పై గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అత్యంత ప్రధాన మైంది, నా జీవిత కలైన జీడ ిపల్లి నుండి బైరవాణితిప్ప ప్రాజెక్టు కృష్ణా జలాలు తరలించడమని, ఆ పథకాన్ని ఖచ్చితంగా పూర్తి చేసి తీరుతామని అటు అసెంబ్లీలోను, ఇటు నేమ కల్లు సభలోను చంద్రబాబునాయుడు ప్రకటించడం మనకు ఎంతో సంతోషక రమన్నారు. తుంగభద్ర ఆదునీకరణ పనుల విషయంలో కూడా ఆయన పూర్తి చేస్తామని స్పష్టం చేశారన్నారు. గతంలో ప్రారంభమై అర్ధాంతరంగా ఆగిపోయిన కారణంగా కాలువలో నీటి ప్రవాహం సక్రమంగా లేక ఇబ్బందు లకు గురవుతున్నామన్నారు. ఈ సమస్యను తీర్చడానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చాడన్నారు. అత్యవసర చేపట్టాల్సిన రూ.38 కోట్ల పనులనకు ఇప్పటికే టెండర్లను కూడా అధికారులు ఆహ్వానించారన్నారు. కణేకల్లు, మాల్యం మధ్యలో రూ.48కోట్లతో నిర్మించబడే నూతన వంతెన నిర్మాణానికి కూడా భూమిపూజ చేశామన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన గోనబావి బీసీ బాలి కల ఆశ్రమ పాఠశాల పనులను రూ.24.05కోట్ల ఖర్చుతో తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆగిపోయిన రెండో రైల్వే వం తెన పైళ్లను కదిలించామని, వాటి ప్రతిపానలు కల్పిస్తున్నామని, రైల్వే శాఖ మంత్రి సోమన్నతో మాట్లాడామని, రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి వారిని ఒప్పించి ఆ ప్రతిపాధనలను డిల్లీకి పంపించే ప్రయత్నం చేశామన్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి కొత్త కావాల్సిన కార్యక్రమాలు మంజూరు చేయిచడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఉంతకల్లు ర్విజర్వా ర్ నిర్మాణానికి చంద్ర బాబు స్పష్టమైన హామీ ఇచ్చారని, దాదాపు రూ.2వేల కోట్ల పైన ఖర్చు అయ్యే రిజార్వయర్ నిర్మాణం పూర్తి అయి తే నియో జకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు ఎంతగా నో ఉపయోగపడుతాయన్నారు. డి.హీ రేహాళ్ మండలంలో పరిశ్రమలు ఏర్పా టు చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. నేమకల్లు -డి.హీరేహాళ్ మధ్యలో ఉన్న 3,500 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా ఉక్కు పరిశ్రమలు నెలకొల్ప డానికి, పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం సమ్మతిం చిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపు 20వేల ఎకరాల్లో విస్తరి ంచిన ఇసుక మేటలను, ఇసుక దిబ్బలను తొలగించడానికి సహకరిం చాలని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుపోతే ఆయన దానికి సమ్మతించారన్నారు. జిల్లా కలెక్టర్ కూడా అధికారులతో చర్చించి ఆలోచ నలు చేసు న్నారన్నారు. ఆరు నెలల కాలంలో ఇన్ని కార్యక్రమాలను మనం చేసుకోవడం చాలా మంచి ప్రగతి అని బావించాలన్నారు. ఓ వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీ స్సులు, జిల్లా, మంత్రుల సహకారం అన్ని ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మంజు నాథగౌడ్, తెదేపా పట్టణాద్యక్షుడు రాజు, పురుషోత్తం, మండల కన్వీనర్ హనుమంతు, టంకశాల హనుమంతు, పొరాళ్ల ధనార్జున, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- పుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి

అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న పుడ్ కమీషన్ ఛైర్మెన్

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి మంచి విద్యను నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ పుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయ ప్రతాప్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన మడలంలో పర్యటించారు. మండలంలోని గౌనిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ....అమా ్మయిలు బాగా చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సువిశాలమైన భవన సముదాయం, శిక్షణ గల ఉపాధ్యాయులు, శుభ్ర మైన ఆహారంతో పాటు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నతస్థాయి చేరుకోవాలని సూచించారు. ఇదే సందర్భంలో ఉప్మా స్థానంలో వేరే అల్పాహారంను మార్చాలని విద్యార్థినిలు ఆయన దృష్టికి తీసుసువెళ్లారు. స్పందించిన పుడ్ కమీషన్ ఛైర్మెన్ ఉప్మాకు బదులుగా ఎగ్‌రైస్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఓ గీతను ఆదేశించారు. అంతకు ముందు మెనూను పరిశీలించి భోజన నాణ్యతను పరీక్షించారు. పాఠశాలల్లోని వంట గది, స్టోర్ రూం, కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లెల రమేష్ మిత్రులు సురేష్ శర్మ, పాఠశాల కమిటీ ఛైర్మెన్ మావిటి రమేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ పుస్తకాలను 300 మంది విద్యార్థులకు పుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయప్రతాప్‌రెడ్డి అందచేశారు. ఆయన వెంట జిల్లా విద్యాశాధికారి కిష్టప్ప, మండల విద్యాధికారులు సురేష్, రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరక్టర్ వరలక్ష్మి, సూపర్‌వైజర్ విజయకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రియాజ్, ఏబిసిడబ్ల్యు బాలాజీ, సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి సరస్వతి ఉన్నారు.

02ATP27_02ATP27.qxd 12-12-2024 PM 10:44 Page 1

హమాలీలకు బోనస్ పంపిణీ -ఎమ్మెల్యే కాలవ

హమాలీలకు నగదు, స్వీట్ బాక్సు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ, గౌరవాధ్యక్షుడు బండి, ఎమ్మెల్యే కాలవ, గౌరవాధ్యక్షుడు బండిని సన్మానిస్తున్న హమాలీలు.

రాయదుర్గం, డిసెంబర్ 11 ప్రభాతవార్త: రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ హమాలీ కార్మికులకు నగదు, మిఠాయిలు పంపిణీ చేశారు. గురువారం రాయదుర్గం పట్టణం లక్ష్మీబజార్‌లో హమాలీ యూనియన్ భవనం ఆవరణంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్పతో కలిసి పంపిణీ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బండి, సభ్యుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నివాస స్థలం లేని ఆరు మంది హమాలీలకు నివాస స్థలం పట్టాలను అందజేశారు. పౌరసర ఫరాల శాఖ ముఠా కార్మికులైన హమాలీలకు దసరా బోనస్ మంజూరు చేయగా ఒక్కో హమాలీ సభ్యుడికి రూ.11వేలతో పాటు స్వీట్ బాక్సులను ఎమ్మెల్యే కాలవ, యూనియన్ గౌరవాధ్యక్షులు బండి అందించారు. ఒక్కో సభ్యుడికి పౌరసర ఫరాల శాఖ ఎనిమితి వేల వంతెన బోనస్ మంజూరు చేయగా హమాలీలు యూనియన్ ద్వారా పోగు చేసుకున్న పొదుపు నిధిని కలిపి 80మంది హమాలీ కార్మికులకు అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ అందుకున్న బోనస్ సొమ్మును వృధా చేయకుండా మీ చిన్నారుల అభివృద్ధి కోసం వెచ్చించి వారిని విద్యావంతులను చేసి వారి విజ్ఞానానికి ఉపయోగపడేలా ఈ నగదును వినియోగించుకో వాలని వారు సూచించారు. ప్రభుత్వం మీ ఆర్థిక అభివృద్ధి కోసం మంజూరు చేసిన బోనస్ సొమ్మును మీ సొంత ఖర్చులకు, ఇతర వ్యసనాలకు వెచ్చించి వృధా చేసినట్లు తెలిస్తే మీ కుటుంబ సభ్యులతో చర్చించి మీ హమాలీ సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందని, ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బండి కార్మికులను హెచ్చరించారు. అనంతరం హమాలీ కార్మికులు ఎమ్మెల్యే కాలవ, ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బండిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు బండి గొల్ల నాగరాజు, ఆంజినేయులు, దేవేంద్రప్ప, హనుమంతు, రాముడు తదితర హమాలీలతో పాటు వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, గుండు మేస్త్రి మారెన్న, తెదేపా పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, రాయదుర్గం మండల తెదేపా కన్వీనర్ హనుమంతు, తెదేపా నాయకులు అశోక్, పాలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

చౌలం గురు స్వామి ఫోటో కి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

మండల పరిధిలోని మోరెపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున గారి సోదరుడు చౌలం గురుస్వామి గారి పెద్ద కర్మ కార్యక్రమంలో టీడీపీ నాయకులతో కలిసి పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతరం ఎమ్మెల్యే మోరేపల్లి గ్రామంలో పెద్ద కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు కి స్థానిక నాయకులు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా వద్దు అందరితో సమానత్వం ముద్దు అని నాకు ప్రత్యేకలు వద్దు మీతో పాటే సమానమే ముద్దు అంటూ సాధారణ కుర్చీలలో భోజనం చేశారు .అనంతరం మోరేపల్లి గ్రామంలో ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏడాది నుంచి తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని కాలనీకి చెందిన మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పంచాయితీ కార్యదర్శికి ఫోన్ చేసి ఒక వారంలోగా బోరు వేయించి మోటారు విద్యుత్ కనెక్షన్ ఇప్పించి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు గ్రామస్తులు అడిగిన వెంటనే శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు .

రైతు పోరుబాట పోస్టర్లు విడుదల

హిందూపురం టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

పోస్టర్లు విడుదల చేస్తున్న దీపిక, వైసిపి నాయకులు

నేడు రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు పోరుబాట కార్యక్రమం పోస్టర్లను గురువారం హిందూపురం వైసిపి కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణురెడ్డి, వైసీపీ నాయకులు విడుదల చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకోవడంలేదని కావున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల కొరకు ఉద్యమ బాట పట్టిందని దీపికా అన్నారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శివకుమార్, మనోజ్ (మింటు), రాము, వైసిపి నాయకులు, వార్డు, మండల కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈఓఆర్‌డి బాధ్యతలు స్వీకరణ

హిందూపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఈఓఆర్‌డి

హిందూపురం మండల ఈ,ఓ,ఆర్,డిగా శివకుమార్ గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ మేరకు ఆయన కార్యాలయంలోని ఎంపీడీవో సరస్వతిని కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం జాయినింగ్ లెటర్ ఇచ్చి బాధ్యతలు స్వీకరించారు బాధితుల స్వీకరించిన ఈ,ఓ,ఆర్,డి శివకుమార్ కు పంచాయతీ కార్యదర్శులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కేంచరాయప్ప, తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటవతేదీనే వేతనాలు అందించాలి. సిఐటియు

రాయదుర్గం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

ఏఈకి వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు.

పరిపాలక సంఘంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు మరియు ఇంజనీరింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆరగంట పాటు స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏఈకి కార్మికులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ రెగ్యులర్ కార్మికులకు బకాయి ఉన్న సేలెండర్ లీవ్స్ అమలు చేయాలనీ, వారికి జిపిఎఫ్ అకౌంట్స్‌ను ఓపెన్ చేయాలని, ఇంజనీరింగ్ సెక్షన్ జీఓ నెంబర్ 36 ప్రకారం రూ.21 వేలు వేతనం అమలు చేయాలని, పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, సకాలంలో కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్యం మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు యూనిఫారం, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు ఇవ్వాలని, అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని, మున్సిపల్ కార్మికులందరికి ఈపిఎఫ్, ఈఎస్ఐ కన్సల్టెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పై తెలిపిన స్థానిక సమస్యలే కాకుండా రాయదుర్గం మున్సిపాలిటిలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పైన మున్సిపల్ కమీషనర్ స్పందించి ఆ సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, పారిశుద్ధ్య వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాము, కార్మికులు నరసింహులు, గోపాల్, ఓబన్న, జావిద్, రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులు, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డియస్సీ ఉచిత మెటీరియల్ వచ్చేసాయ్

దగ్గరుండి మెటీరియల్ ఆన్‌లోడ్ చేయించిన శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు.

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

వచ్చిన మెటీరియల్‌ను చూపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

మొట్ట మొదటిగా రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉచిత మెగా డియస్సీ ఉచితంగా కోచింగ్ నిర్వహించిన శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అన్ని వర్గాల నుండి ప్రశంసలు పొందుతున్నారు. 1000మందికి మెటీరియల్‌ను రూ.18లక్షల దాక సొంత నిధులతో వెచ్చించినట్లు తెలిపారు. అందులోభాగంగా నేడు విజయవాడనుండి రెండు ప్రత్యేకవాహనాలల్లో డియస్సీ మెటీరియల్ నేడుప్రజావేదికకు చేరాయన్నారు. ఆ మెటీరియల్‌ను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించి ఆన్‌లోడ్ చేయించారు. త్వరలో ఉచితంగా డియస్సీ అభ్యర్థులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి. ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

విలేఖర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ ఉన్న యువత కోసం ఉద్యోగ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా దాదాపు 200కు పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మెగా జాబ్ మేళాను కళ్యాణదుర్గం మున్సిపాలిటి పరిధిలోని దొడగట్ట వద్ద ఉన్న జ్ఞానభారతి స్కూల్‌లో ఈ నెల 13,14తేదీలలో నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 8వేల మందికి పైగా ఉద్యోగ మేళాకు రిజిస్టర్ చేసుకున్నారని, రిజిస్టర్ చేసుకున్న యువతి, యువకులు హాజరై జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీర్పి గ్రామంలో రెవెన్యూ సదస్సు

బెలుగుప్ప, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

మండల పరిధిలో సీర్పి గ్రామంలో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సుకు బెలుగుప్ప మండల తహశీల్దారు షర్మిలా అధ్యక్షత వహించారు. రైతులు, ప్రజలు, భూ అభ్యంతరాలు, భూ యజమానులకు సంబంధించిన విషయాలు వారికి తెలియజేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వాటిని పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. అందులో భాగంగా భూ సర్వేలు, భూ కొలతలు, వారసత్వ భూములు సంబంధించిన వాటిని రీ సర్వే, మార్పులు, చేర్పులు సరిహద్దు లాంటి వాటిని పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర్‌ఆఓ ఈశ్వర్‌రెడ్డి, గ్రామ సర్వేయర్ శ్రీధర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, సీర్పి గ్రామ సర్పంచు భూతప్ప, సునీల్, రాధకృష్ణ, విరుపాపల్లి రాధకృష్ణ, ఆర్.తిమ్మానాయుడు, అమిలినేని బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది- దేవినేని అవినాష్

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

అపర్ణ బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న అవినాష్

మండలంలోని మంగళకుంట గ్రామంలో అపర్ణ టిడిపి మహిళా కార్య కర్త అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసు కున్న నాయకులు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో అపర్ణ(26)మృత దేహానికి టిడిపి నాయకులు దేవినేని అవినాష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల కింద రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అపర్ణకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారని, అపర్ణ భర్త ప్రస్తుతం ఎంపిపి పాఠశాల ఛైర్మెన్‌గా ఉన్నారన్నారు. తమ పార్టీ అన్ని విధాలా చేదోడుగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ వైస్ ఛైర్మెన్ ముదిగల్లు శ్రీనివాస్‌రెడ్డి, ఊటంకి రామాంజినేయులు, పాలవేంకటాపురం రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోండి - తహశీల్దారు

శెట్టూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రస్తా వివాదాన్ని క్షేత్రస్థాయిలో గ్రామస్తులతో కలిసి వెళ్లి సమస్యను పరిష్కరిస్తున్న తహశీల్దారు

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి మీ భూమి మీహక్కు అనే కార్యక్రమాన్ని రెవెన్యూ, సచివాలయ సిబ్బంది అందరూ కలిసి గ్రామ సచివాలయం దగ్గర సభను ఏర్పాటు చేసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి ఆ అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని, అందుకు అనుగుణంగా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తహశీల్దారు తెలియజేశారు. స్థానిక నాయకులు తహశీల్దారుకి తమ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా గ్రామంలో ఎవరైనా బతుకుతెరువు కోసం వేరే చోటికి వెళ్లారో వాళ్ల భూమి పాస్ పుస్తకాలను వేరే వాళ్లకి బదిలీ చేయడం తమ గ్రామంలో జరిగిందని దీనిని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. పొలాలకి వెళ్లేందుకు రస్తా లేదని చాలా మంది రైతులు ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. వీటిన్నింటికీ స్పందించిన తహశీల్దారు మాట్లాడుతూ.. రైతుల ఇబ్బంది లేకుండా అధికారులు నడుచుకోవాలని రైతులకు రస్తా వివాదం లేకుండా చూడడాలని అధికారులకు తహశీల్దార్ తెలియజేశారు. ఒక రస్తా వివాదం ఎక్కువ ఉండటంతో తహశీల్దారు ఆ వివాదం ఉన్న స్థలం దగ్గరికి వెళ్లి గ్రామస్తులను, నాయకులను తమ వెంట తీసుకెళ్లి ఆరస్తా వివాదం పరిష్కరించారు. ఇంకను ఏమైనా రెవెన్యూ అధికారులకు సంబంధించి సమస్యలు ఉంటే తనను ఎల్లవేళలా సంప్రదించాలని తహశీల్దారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, విఆర్ఓ సచివాలయ సిబ్బంది, సర్పంచు చిట్టెమ్మ, ఎంపిటిసి ముత్యాలు, మాజీ ఎంపిపి చితప్ప, మాజీ సర్పంచు మరి స్వామి, తెలుగు యువత మండల అధ్యక్షులు ఖాదర్‌వలి, వైస్ సర్పంచు గురుమూర్తి, మాజీ కోఆప్షన్ మెంబర్ హిమావళి, స్టోర్ డీలర్లు బొజ్జప్ప, వీరభద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ విరుపాక్షి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

భూ వివాదంలో దయాధులు హత్యకు గురైన సంఘటన రాయదుర్గం మండలంలోని చదం గ్రామంలో చోటు చేసుకుంది. భూమి సమస్య కారణంగా దయాధుడిని హత్య చేసిన సంఘట కలకలం రేపింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు రెండు రోజుల క్రితం చదం గ్రామంలో పొలంలో ఉన్న గంగాధరపై దాయధులు దాడి చేసి గాయపరిచారన్నారు. దీంతో గంగాధరను మెరుగైన చికిత్స కోసం బళ్ళారికి తరిలించారు. గురువారం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందిడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని పోలీస్ ఫికేట్ నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శవాన్ని బళ్లారి నుండి తీసుకుని వచ్చి ఎటువంటి గొడవలు జరగకుండా అంత్యక్రియల ప్రక్రియను పోలీసులు పూర్తి చేయించారు. తన భర్తను ధయాధులు హత్య చేశారని భార్య కన్నీరు మున్నీరైంది.

పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించిన అడిషనల్ ఎస్‌పి

గుత్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్‌పి

గుత్తి పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో వున్న పోలీస్ క్వార్టర్స్‌ను గురువారం జిల్లా అడిషనల్ ఎస్‌పి ఇలియాజ్ పరిశీలించారు. దశాబ్దాల కిందట నిర్మించిన క్వార్టర్స్ దాదాపు శిథిలావస్థకు చేరుకోవడంతో అవి కాస్త నిరుపయోగంగా మారాయి. వాటి స్థానంలో నూతన క్వార్టర్స్‌ను నిర్మించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన ఫుట్‌బాల్ మైదానం సమీపంలో వున్న పురాతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ సురేష్, హెడ్‌కానిస్టేబుల్ జాఫర్, తదితరులు వున్నారు.

లేపాక్షిలో రెవెన్యూ సదస్సు

లేపాక్షి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మాట్లాడుతున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

మండల కేంద్రమైన లేపాక్షిలోని వెలుగు కార్యాలయంలో మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి సర్వే కోసం రెండు అర్జీలు, ఇంటిపట్టా కోసం 8, సమస్యాత్మక భూముల పరిష్కారానికి ఒకటి, పట్టాదారుపాసుపుస్తకాల కోసం ఒకటి అర్జీలను తహశీల్దార్, ఇతర అధికారులు స్వీకరించారు. నంజుండేశ్వరస్వామి, కనుమ నరసింహ స్వామి ఆలయాల భూములు అన్యాక్రాంతమయ్యాయని ఆ పట్టాలు ఇతరుల పేరున వున్నాయని వాటిని వెంటనే ఆ ఆలయాల పేరున రిజిస్టర్ చేయాలని దేవాదాయశాఖ సహాయకులు మల్లికార్జున అర్జీఅందచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్నూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడు తాయన్నారు. ఈ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలియచేశారు. ఈ సదస్సులో డిప్యూటి తహశీల్దార్ కుమార్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమీల, విఆర్ఓ రమేష్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న దళిత యువకుడికి రూ.10వేలు ఆర్థిక సాయం

శెట్టూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆడగడమే ఆలస్యం నిరుపేద కుటుంబాలకు తన వంతుగా చిరుసాయం చేయడం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ నైజం. అయితే నియోజకవర్గంలో ఎవరు ఏ కష్టంతో వచ్చినా తనవంతుగా సాయం చేయడం బద్దేనాయక్ గొప్పతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇందులో భాగంగా శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి చ ఎందిన హరిజన పిట్టి రామాంజినేయులకు మెదడులో రక్త గూడు కట్టుకొని ఆరోగ్యం విషమంగా ఉంది. ప్రస్తుతం బెంగుళూరులోని శ్రీనివాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రామాంజినేయులు నిరుపేద కుటుంబం కావడంతో అతని ఆపరేషన్ కోసం ఐదు కల్లు యువకులు విరాళాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా ఐదు క ల్లు యువత ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్‌ను సంప్రదించగా ఆలోచన చేయకుండా తన దగ్గర ఉన్న 10వేలు అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. అడిగిన వెంటనే స్పందించిన బద్దేనాయక్‌కు ఐదు కల్లు యువకులు కృతజ్ఞతలు తె లిపారు. ఈ కార్యక్రమంలో సూర్య టైల్స్ సురేష్, ఐదుకల్లు చట్టం రామాంజినేయులు, ఐదుకల్లు యువత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు

డి.హిరేహాళ్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీవో వసంతబాబు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంతబాబు తెలిపారు. గురువారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని మురడి, ఎం. హనుమాపురం గ్రామాల్లో పంచాయితీ కార్యలయం ఆవరణల్లో తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సు కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్యఅతిథిగా పాల్గొని రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశంను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ వి ఐఏఎస్ ఆదేశాల మేరకు రైతుల భూ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు చూపేందుకు ఈ గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైనట్లు ఆయన చెప్పారు.ఈ గ్రామ సదస్సు ద్వారా ప్రజలకు, రైతులు నుండి భూ ఇతర సమస్యల పై అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో ఆ అర్జీలను తమ అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో ప్రజలకు సూచించారు. గ్రామ సభ ద్వారా ప్రజల సమస్యలపై అంధించిన అర్జీలను సమస్యల వారిగా విభజించి నిర్ధేశించిన గడువులోగా ఆ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆర్డీవో తహసీల్దార్, ఇతర శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మురడి సర్పంచ్ గంగన్న, సర్వేయర్ రవితేజ, వీఆర్వోలు నాగరాజు, ఎద్దుల రఘునాథ్, వీఆర్ఏలు బాలరాజు, రామాంజినేయులు, ఫణి, చిదానందా, ఆయా గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు ఆయూ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభ్యున్నతికి చేయూతనిస్తాం

గుత్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గుమ్మనూరు నారాయణ మాట్లాడుతున్న దృశ్యం

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వారి అభ్యున్నతికి ప్రభుత్వం ద్వారా చేయూతనిస్తామని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ హామీ ఇచ్చారు. గౌతమపురి దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం నుండి ఎన్‌టిఆర్ సర్కిల్, గాంధీచౌక్, రాజీవ్‌సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఇఒఆర్‌డి శివాజీరెడ్డి, పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, సమాఖ్య అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి వెంకటేష్, రవి, బయపరెడ్డి, రంగయ్య, లక్ష్మినారాయణ, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ

జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో గురువారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. కుటుంబ ఆస్తుల వివాదాల కారణంగా నటుడు, మాజీ ఎంపి మోహన్‌బాబు విలేకరులపై దాడి చేయడం అమానుషమని సంఘం నాయకులు విమర్శించారు. తక్షణమే అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. గాంధీచౌక్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ సురేష్‌కు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఓబులేసుకు వినతిపత్రాలను అందచేశ

గ్రామ పంచాయతీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి టి.నాగ రాజునాయుడు పాల్గొన్నారు. గురువారం డిపిఒ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవడుగూరు, పామిడి మండల ప్రజాపరిషత్ కేంద్రాల్లో జరుగుతున్న లోకలైజేషన్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్దేశించిన గ్రామాల అభివృద్ధికి తోడ్పడే 9 లక్ష్యాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని గ్రామాల అభివృద్ధికి అందరూ మండల, గ్రామస్థాయి మాతృశాఖలు కృషి చేయాలని తెలిపారు. అలాగే ఇంటి పన్ను, ఇతర పన్నుల వసూళ్లను జనవరి 15లోపు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ అభివృద్ధిలో ఉద్యోగుల సమన్వయ పాత్ర గురించి వివరించారు. అలాగే ప్రజా సమస్యలు, ఫిర్యాదులు పరిష్కారంలో భాగంగా వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పెద్దవడుగూరు గ్రామ పంచాయతీలో వున్న ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను సందర్శించి అలాగే అన్ని పంచాయతీల్లో వున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సత్వరమే వినియోగంలోకి తీసుకుని రావాలని ఆదేశించారు. ఇందులో భాగం గా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

అనంతపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడు కలు ఘనంగా నిర్వహించారు. దీనికి ము ఖ్య అతిథిలుగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. పల్లె వెంకట కృష్ణ కిషోర్, రిటైర్డ్ డిజిపి శ్రీ ఎన్ శంకర్ రెడ్డి, శ్రీ కృష్ణ దేవరాయ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. బి. రవీంద్రనాథ్ రెడ్డి గారు మరియు విశ్రాంత శాస్త్రవేత్త ప్రొఫెసర్. టి. శివానంద గారు వీరంతా కార్యక్రమంకి అతిథిలుగా విచ్చేశారు. మొట్టమొదటిగా ఈ కార్యక్రమంలో శ్రీమతి. పల్లె ఉమ గారి చిత్రపటానికి పూలదండ వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో బి. ఎస్సి హార్టికల్చర్ (హానర్స్) రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాలలో చేరిన మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యార్థులను సభా వేదిక మీదకి పిలిచి ఒక పుష్పం ఇచ్చి ఘనంగా ఆహ్వానిచ్చారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ హార్టికల్చర్ కోర్స్‌కి మంచి డిమాండ్ ఉందని కావున ప్రతి విద్యార్థి క్రమశిక్ష ణతో ఉండి బాగా కష్టపడి చదివి జాతి రత్నాలు గా మంచి పేరు ప్రాఖ్యాతలు తెచ్చుకోవాలని విద్యార్థులుకి తెలియజేశారు. ఉపన్యాసం అనంతరం సాంస్క్ృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమల్లో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రెషర్స్‌డేలో మాట్లాడుతున్న ఛైర్మన్ పల్లె కిషోర్

సంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థులు

స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమానికి తరలిన రైతులు

కదిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో 13వ తేదిన జరిగే స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి కదిరి వ్యవ సాయ శాఖ డివిజన్ నుంచి రైతులు గురువారం తరలి వెళ్లారు. స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమానికి వెళ్తున్న బస్సును కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ, వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యనారాయణ, తహశీల్దాశీల్దారు మురళీకృష్ణజ్ఞలు జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు పెద్ద ఎత్తున మంత్రులు ఇతర విఐపిలు ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ కార్యాలయ, ఏఓ శ్రీనివాసరెడ్డి, స్టాక్‌పాయింట్ నాగేంద్ర, సర్వేయర్ హార్టికల్చర్ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర బస్సును ప్రారంభిస్తున్న ఆర్డిఓ వివిఎస్ శర్మ

మున్సిపల్ వర్కర్ల సమ్మెకు సిపిఐ మద్దతు

కదిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా ఇంజినీరింగ్ సెక్షన్‌లో పని చేస్తున్నటువంటి కార్మికులకు, కార్మికుల సమస్య లు పరిష్కరించానలి కోరుతూ చేపట్టిన సమ్మెకు సిపిఐ పట్టణ సమితి నాయకులు కె.లియాఖతలి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లియాఖతలి మాట్లాడుతూ.. ఒప్పంద కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇంజినీరింగ్ సెక్షన్‌లో నెలకొన్న న్యాయమైన డిమాండ్లను వెంట నే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మధు నాయక్, రమణ, మహిళా సంఘ సభ్యులు శోభరాణి, శాంతి, మాధవి, భవానిలు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులను ఉద్దేశించి మాట్లాడు తున్న ఎఐటియుసి నాయకులు లియాఖతలి

ఈ నెల 15న కదిరిలో రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీలు

కదిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 15న ఆంధ్రప్రదేశ్ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోషియేషన్, అనంతపురం డ్యాన్స్ సోర్ట్స్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కదిరిలోని శ్రీవాల్మీకి పాఠశాలలో రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డ్యాన్స్ మాస్టర్ మనోహర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి 200 మంది పాల్గొంటున్నారు. పోటీల్లో విజేతలైన వారికి పంజాబ్ రాష్ట్రం లుధియానాలో ఈ నెల 27, 28 తేదీలలో జరిగే 15వ జాతీయ డ్యాన్స్ పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనే కళాకారులు తమ పేర్లను ఈ నెల 14వ తేదిలోపు ఆర్గనైజర్ డాక్టర్ మనోహర్ వద్ద నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 8639476001, 7019505266లకు సంప్రదించాలన్నారు. ఎంపిక కమిటీ సభ్యులుగా పట్నం శివ ప్రసాద్, మురళీకృష్ణ, మనోహర్‌లు వ్యవహరిస్తారని, రాష్ట్ర అబ్జర్వర్‌గా శ్రీనివాసులు వ్యవహరిస్తారని వారు తెలిపారు.

నిత్యం పురుగుల అన్నం పెడుతున్నారంటూ రోడ్డెక్కిన విద్యార్థులు - మద్దతు తెలిపిన ఎఐఎస్‌పి నాయకులు

కదిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పట్టణంలోని డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశ లలో నిత్యం పురుగుల అన్నం పెడుతున్నారంటూ ఆ పాఠశాల విద్యార్థులు అనంతపురం-మదనపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఏఐఎస్‌పి నాయకులు నరసింహా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ఉండకుండా వార్డెన్ మెనూ ప్రకారం వడ్డించకుండా సమయానికి అన్నం పెట్టకుండా విద్యార్థులకు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఉన్నతాధికా రులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా వార్డెన్‌పై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవినాష్, ప్రతీప్, పృద్వి, రాకేష్, కిరణ్, సాయికుమార్, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ఎగువపల్లిలో రెవెన్యూ సదస్సు

కదిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలంలోని ఎగువపల్లిలో గురువారం తహశీల్దారు మురళీకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామంలో నెలకొన్న సదస్సులను అధికారుల దృష్టికి అక్కడి రైతులు తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పోలప్ప, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు

ఎఐఎస్‌పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా రాజేష్‌కుమార్ నియామకం

నంబులపూలకుంట, డిసెం బర్ 12 ప్రభాతవార్త

ఎఐఎస్‌పి రాష్ట్ర నాయకుల సమావేశంలో యాదల్ల రాజ్‌కుమార్‌ను రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నేతలు ప్రకటిం చారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లా డుతూ.. గత పది సంవత్సరాల నుంచి విద్యార్థుల, యువకుల నిరుద్యోగుల, ప్రజా సమస్యలపై అనేక ఉద్య మాలు చేశామన్నారు. అందుకు గుర్తించి నాకు ఈ బాధ్యతలు ఇచ్చినటువంటి నాయ కులందరికీ విప్లవాది ధన్యవాదాలు తెలుపుకు ంటున్నానన్నారు. అదే విధంగా భవిష్యత్తులో విద్యార్థి, యువజన, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని అలాగే ఆల్ ఇండియా స్టూడెంట్ పవర్ అభివృద్ధి కోసం పని చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

ఎఐఎస్‌పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ రాజేష్‌కుమార్

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ. సిఈఓ వెంకటసుబ్బాయ్య, ఎంపిడిఓ దివాకర్

అనంతపురం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల పరి షత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ప్రజాప్రతి నిధులకు, అధికారు లకు రెండు రోజులు పాటు స్వయం సమృద్ధి,సుస్థిరా భివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్ర మాలు మండల అధికారులు నిర్వహించి పేదరికం నిర్మూలన ,ఆరోగ్య కరమైన గ్రామం,జీవనో పాధి కల్పన, సురక్షితమైన నీరు,పరిశుభ్రత కలిగిన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఈఓ వెంకటసుబ్బాయ్య, ఎంపిడిఓ దివాకర్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు, అధికారులు లక్ష్యాలను నిర్దేశిం చుకుని పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి చంద్రకుమార్,ఈఓఆర్‌డీ వెంకటనాయుడు,మండల అధికారులు, సర్పంచులు,ఎంపిటిసిలు,పంచాయితీ కార్యదర్శులు,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి పై శిక్షణ ఇస్తున్న అధికారులు.

ఏపి నుంచి ఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గా తాటీచెర్ల రైతు బిడ్డ జి.భార్గవి ఎంపిక.

అనంతపురం రూరల్, డిసెంబర్12ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం తాటీచెర్ల గ్రామానికి చెందిన రైతు జి.శివయ్య కుమారై జి.భార్గవి ఏపి నుంచి ఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గా ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల,గ్రామ ప్రజలు పేర్కన్నారు. ఈ సందర ్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, కెఎస్ఆర్ కళాశాల అధ్యపకులు,బాలిక తల్లిదండ్రుల మాట్లాడుతూ జి.భార్గవి ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 2023.2024 సంవత్సరంలో జరిగిన పదోవ తరగతి పరీక్షలో 500 మార్కులు సాధించిన జి.భార్గవి 3ఏ సైడ్ వాలీబాల్ అసోసియేషన్ స్కూల్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా జరిగిన మ్యాచ్‌లో పాల్గొన్న ఆరు మంది అమ్మాయిల టీంలో జి.భార్గవి ఒక్కరాని అయితే ఆరు మంది అమ్మాయిల టీం నుంచి ఏపి నుంచి జి.భార్గవిని ఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గాసెలెక్ట చేసి ఇండియా కోచింగ్ క్యాంపుకు హాజరుకావాలని ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. ఒక మారుమూల గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన జి.భార్గవి ఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గా ఎంపిక కావడం ఇటు గ్రామానికి ,అటు విద్యను అభ్యసించ పాఠశాలకు,కళాశాలకు గర్వకారమన్నారు. ఈ అమ్మాయి క్రీడాల్లో రాణించాలనే ఉద్దేశంతో తాటీచెర్ల పాఠశాల పనిచేసే ఉపాధ్యాయుడు అశోక్ కుమార్‌రెడ్డి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఇప్పుడుఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గా ఎంపిక అవ్వడంతో పాఠశాల తరుపున ప్రధానో పాధ్యాయులు రామ్ కుమార్ అమ్మాయికి ఖర్చులకు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గా ఎంపికై జి.భార్గవిని ఉపాధ్యాయులు, గామంలోని ప్రజలు అభినందనలు తెలియజేశారు

ఉత్తమ వాలీబాల్ ప్లేయర్ గా ఎపికైన తాటీచెర్ల విద్యార్థిని జి.భార్గవి

ఘనంగా వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలు. - వైఎస్సార్‌సిపి నాయకులు,కుటుంబ సభ్యులు,మిత్రులు.

అనంతపురం రూరల్, డిసెంబర్12ప్రభాతవార్త:

అనంత జిల్లా వైఎస్సార్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి,కక్కలపల్లి కాలనీ ఎంపిటిసి వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సిపి నాయకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, కార్యకర్తల ఆధ ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.గురువారం వడ్డే శ్రీనివాసులు పుట్టినరోజు వేడుకలను ఆయన నివాసంలో రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు, మిత్రులు,కుటుంబ సభ్యులు,బంధువులు శ్రీనివాసులుకు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శ్రీనివాసలు అందరితో కలసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత జిల్లా వైఎస్సా ంసిపి జిల్లా అధికార ప్రతినిధి,కక్కలపల్లి కాలనీ ఎంపిటిసి వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సిపి నాయకులు,కుటుంబ సభ్యులు, మిత్రులు,కార్యకర్తల ఘనంగానిర్వహిస్తుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వడ్డే శ్రీనివాసులు ఇందునూరేళ్ళుఆరోగ్యంగను,కుటంబ సభ్య లతో సంతోషంగా జీవించాలనిఆ దేవుని కోరుకోవడం జరుగతుందన్నారు.

అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు

- నేడు జరిగే రైతు ర్యాలీని జయప్రదం చేయండి - వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబునాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతోందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ విమర్శించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో అన్ని వర్గాలకు హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలపాలనలో పింఛన్లు తప్పా ఏ ఒక్క సంక్షేమ పథకం కానీ, అభివృద్ధి కార్యక్రమాలు కానీ చేపట్టిన పాపాన పోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా రూ.13500 అందిస్తుంటే అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20వేలు అందిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేతలు ఆరు నెలల పాలనలో ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. అదే విధంగా ముస్లిం మైనార్టీలకు దుల్హాన్ పథకం కింద సాయం అందించలేదని, విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి గురించి ఆలోచనే చేయడం లేదన్నారు. విద్యుత్ బిల్లులు ముటుకుంటేనే షాక్ కొట్టేలా రేట్లు పెంచారని విమ ర్శించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై వైసీపీ పోరాటాలకు సిద్ధం అవుతోందని అందులో భాగంగానే రైతు విద్యుత్, విద్యార్థుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టం జరుగుతో ందన్నారు. రైతు సమస్యలపై శుక్రవారం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే ర్యాలీ కార్యక్రమంలో ర్యాలీ, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో జిల్లా ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న సైఫుల్లా బేగ్

నిట్టూరులో రెవెన్యూ సదస్సు

యాడికి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని నిట్టూరు గ్రామంలో గురువారం గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసు లు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మొత్తం 51 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 46, ఇతర దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో శ్రీఅయ్యప్పస్వామి గ్రామోత్సవం - అన్నదానం నిర్వహించిన బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శ్రీఅయ్యప్పస్వామి 35వ గ్రామోత్సవాన్ని గురువారం మాలదారులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి అయ్యప్పస్వామి మాలదారు లు, భక్తులకు ఎంపిపి దంపతులు బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అయ్యప్పస్వామి మాలదారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డు మర్రి రామమోహన్, వార్డు సభ్యులు గుంత తిరుపతి, మాలపాటి సతీష్‌నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, పఠాన్, దూద్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎంపిపి దంపతులు

భారత్ గ్యాస్ కోసం వినియోగదారుల పడిగాపులు

యాడికి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం భారత్ గ్యాస్ కోసం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వాహనం కోసం వినియోగదారులు పడిగాపులు కాచి తీవ్ర అసహనానికి గురయ్యారు. వినియోగదారులు గ్యాస్ అతనికి ఫోన్ చేయగా స్పందించడం లేదని వాపోయారు. వారు డిప్యూటి తహశీల్దార్ మారుతిప్రసాద్‌రెడ్డికి సమస్య వివరించగా గ్యాస్ డోర్ డెలివరీ చేస్తారు కదా అని తన సందేహాన్ని వెలిబుచ్చారు. యాడికి, రాయలచెరువు తదితర గ్రామాల్లో భారత్‌గ్యాస్ డోర్ డెలివరీ చేయరని ఆటో వద్దకు వినియోగదారులే వెళ్లాలని పేర్కొనడంతో మారుతిప్రసాద్‌రెడ్డి భారత్‌గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకునితో మాట్లాడారు. తమకు యాడికిలో వేల కొలది గ్యాస్ కనెక్షన్లు వున్నాయని డోర్ డెలివరీ కుదరదని వినియోగదారులకు తాపీగా సమాధానం చెప్పినట్లు సమాచారం. మధ్యాహ్నం 3 గంటల సమయంలో తాపీగా గ్యాస్ ఆటో వచ్చి వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే విమర్శలు తీవ్ర రూపం దాల్చినట్లు వినియోగదారులు గొనుక్కుంటూ వెళ్లడం గమనార్హం.



భారత్ గ్యాస్ కోసం ఎదురు చూస్తున్న వినియోగదారులు

ఘనంగా శ్రీసాయినాథుని పల్లకిసేవ

యల్లనూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనం గా నిర్మించిన శ్రీషిరిడిసాయి బాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతాభిషే్కాలు, అర్చనలు తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీషిరిడిసాంబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

వైకాపా నాయకుని మృతికి సంతాపం

యాడికి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నారాయణరెడ్డి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి రమాదేవి గ్రామానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. అదేవిధంగా వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, పలువురు వైకాపా నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కాలినడకన కసాపురంకు బయలుదేరిన మాలదారులు

యాడికి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రం నుండి శ్రీఆంజనేయస్వామి మాలదారులు గురువారం కసాపురంకు బయలుదేరి వెళ్లారు. ప్రతి ఏడాది ఆధ్యాత్మిక చింతనలో భాగంగా ఈ ఏడాది కూడా యాడికిలో పలువురు శ్రీఆంజనేయ స్వామి మాల ధరించారు. అకుంఠి తదీక్ష, దక్షతతో అత్యంత భక్తిశ్రద్ధలతో అంజనేయస్వామి మాలదారులు 41 రోజుల మండల దీక్ష పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు చింతవనం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కసాపురం ఆంజనేయస్వామి దర్శనార్థం కాలినడకన బయలుదేరి వెళ్లారు. బయలుదేరిన వారిలో దేరంగుల నాగశేఖర్‌తో పాటు పలువురు మాలదారులు వున్నారు.

కాలినడకన కసాపురం వెళుతున్న మాలదారులు

పప్పుశనగ పంటను పరిశీలించిన ఏఒ

యల్లనూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలో సాగులో వున్న పప్పుశనగ పంటను గురువారం మండల వ్యవసాయాధికారి రామకృ ష్ణుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం మేఘావృ తంగా వుండడంతో తేమ శాతం ఎక్కువగా వుందని భూమిలో కూడా తేమ శాతం ఎక్కువగా వుందని కావునా ఇటువంటి పరిస్థితుల్లో పప్పుశనగ పంటకు రెండు రకాల తెగుళ్లు వచ్చే అవకాశాలు వున్నాయన్నారు. ఇందులో ఒకటి వేరుకుళ్లు తెగులు మరొకటి ఎండు తెగులు అన్నారు. ఈ తెగుళ్లు సోకిన మొక్కలు వడలిపోయి చనిపోయే ప్రమాదం వుందన్నారు. దీంతో దిగుబడి తగ్గిపోతుందన్నారు. కావునా రైతులు దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్, మెటలాక్సిల్, కెప్టెన్, హెక్సా ఖనజోల్ వంటి మందులను 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి తెలియచేశారు.

పప్పుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఒ రామకృష్ణుడు

గుంతలు లేని రోడ్ల కోసం మిషన్ ప్రాజెక్ట్

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గుంతలు లేని రోడ్ల కోసం మిషన్ ప్

04ATP12_04ATP12.qxd 12-12-2024 PM 11:16 Page 1

పీవీకేకె ఐటీలో పరిశోధన, ఆవిష్కరణలపై సదస్సు

మేధో సంపత్తి హక్కుల ప్రాధాన్యతపై నిపుణుల చర్చ

అనంతపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిది

పీవీకేకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధన మరియు అభివృద్ధి విభాగం, మేధో సంపత్తి హక్కులవిభాగం, సంయుక్తంగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాల యంలోని పరిశోదన, ఆవిష్కరణ, మేధోసంపత్తిలపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కె. నాగభూషణ్ రాజు మాట్లాడారు. ఇంజనీరింగ్, టెక్నాలజీ విభాగ డీన్గా మరియు నైపుణ్యాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, ఇన్క్యుబేషన్ సెంటర్ డైరెక్టర్గా ఉన్న ప్రొఫెసర్ రాజు గారు, తమ విశ్లేషణాత్మక ప్రసంగంలో విద్యా మరియు పరిశోధనలో అగ్రగామిత్వానికి సంబంధించిన అనేక అంశాలను విశదీకరించారు. ఈ కార్యక్రమానికి పరిశోధన మరియు అభివృద్ధి డీన్ డా. జి. శ్రీనివాసన్, ఆతిథ్యం ఇచ్చారు. ప్రొఫెసర్ రాజు గారి ప్రసంగం పరిశోధన పద్ధతులు, స్టార్టప్ ఎకోసిస్టమ్స్, మేధో సంపత్తి హక్కుల ప్రాథమికాలు, మరియు వ్యూహాత్మక ఆలోచనా విధానాలపై ముఖ్యమైన విషయాలను సమగ్రంగా పరిచయం చేసింది. తన విస్తృతమైన పరిశోధనా అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, ప్రారంభ పరిశోధకులు మరియు వ్యాపారవేత్తలకు మార్గదర్శకత్వం అందించగల ఆచరణాత్మక వ్యూహాలను ప్రసంగంలో పంచుకున్నారు. క్రమబద్ధమైన పరిశోధన ప్రణా ళిక, మేధో సంపత్తి హక్కుల జ్ఞానం ఉన్నత స్థాయికి తీసుకువెళ్లగలదని ప్రొఫెసర్ రాజు గారు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐపిఆర్ సెల్ కన్వీనర్ డా. కె. చెన్నకేశవులు, కో కన్వీనర్ డా. ఎన్. చిత్ర, పరిశోధన మరియు అభివృద్ధి కో కన్వీనర్ వినయ్ కుమార్తో పాటు వివిధ అకడమిక్ విభాగాల అధ్యాపకులు కూడా పాల్గొ న్నారు. ప్రిన్సిపాల్ డా. బి. రమేశ్ బాబు మరియు వైస్ ప్రిన్సిపాల్ డా. దీప్తి జోర్ధనా నిపుణులను సన్మానించి, విద్యా రంగానికి చేసిన వారి సాంకేతిక మేధస్సును అభినందించారు. ఈ సమావేశం పరిశోధన సం స్కృతి, ఆవిష్కరణలను ప్రో తహించడానికి సంస్థ కట్టుబాటును ప్రతిబిం బిస్తూ, అభిప్రా యాల మార్పిడి మరియు జ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేసింది.

సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖులు, విద్యావేత్తలు

ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం కల్పించండి - బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులురెడ్డి

శింగనమల డిసెంబర్ 12 (ప్రభాతవార్త) భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి, టు మెన్ కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ని కలిసి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని కుటుంబ పెద్దకు బీమా సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబ పెద్ద కు ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం, సంవత్సరానికి ..20 రూపాయలు చెల్లించి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించవలసిందిగాకోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూటమిలో భాగంగా రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ నాయ కులు ఎమ్మెల్యేని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మాన వతి వెంకటయ్య, మండల ఉపాధ్య క్షుడు రాంరెడ్డి నర్సింహారెడ్డి, నార్పల మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు రామ్మోహన్, బిజెపి సీనియర్ కార్యకర్త నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న బిజేపీ నేతలు

అర్బన్‌లో చురుగ్గా టిడిపి సభ్యత్వాల నమోదు

50 వేలు అందజేసిన రుద్రంపేట టిడిపి నాయకుడు భక్తవత్సలం - 31న డివిజన్ నాయకుడు చర్లోపల్లి రామకృష్ణ మరో 50వేలు అందజేత - టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్‌కి విరాళాలు అందజేసిన నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో సభ్యత్వాల నమోదు చురుగ్గా సాగుతోంది. టిడిపి సానుభూతిపరుల్లో పేదలకు సభ్యత్వం ఉండాలన్న ఉద్దేశ్యంతో పలువురు నాయకులు విరాళాలు అందజేస్తున్నారు. తాజాగా రుద్రంపేట, టిడిపి నాయకుడు భక్తవత్సలం 50వేలు, 31వ డివిజన్‌కు చెందిన చర్లోపల్లి రామకృష్ణ మరో 50వేలు అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గంగారామ్‌కి ఈ విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన నాయకుల్ని ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్, టిడిపి నాయకుడు గంగారామ్‌లు అభినందించారు. మరోవైపు సభ్యత్వాలు మరింత వేగంగా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. పలు డివిజన్లలో సభ్యత్వాల నమోదు తక్కువగా ఉందని, అక్కడి నాయకులు చొరవ తీసుకుని టిడిపి సానుభూతిపరులతో సభ్యత్వాలు చేయించాలని సూచించారు. దీనిపై ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, జిల్లా అధికార ప్రతి నిధులు సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, సీనియర్ నాయకులు మణికంఠ బాబు, కాకర్ల ఆది, కురువ సంఘం యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టైలర్ శీన, తమ్మి నేని శ్రీవర్ధన్ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంగారామ్‌కి విరాళం అందజేస్తున్న టిడిపి నేత భక్త వత్సలం

14న సాగునీటి సఘాలకు ఎన్నికలు - తహశీల్దార్ శ్రీధరమూర్తి

పామిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని పామిడి, ఎద్దులపల్లి సాగునీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువులైన రామగిరి, పాళ్యం, అనుంపల్లి చెరువులకు ఈనెల 14న శనివారం నిర్వహించనున్న ఎన్నికలకు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేసినటున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి గురువారం పత్రికలకు విడులద చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పామిడి, ఎద్దులపల్లి పెద్ద కాలువలకు 12 మంది ప్రాదేశిక సభ్యులు, మైనర్ ఇరిగేషన్ చెరువులు (రామగిరి, పాళ్యం, అనుం పల్లి) ఒక్కో చెరువుకు 6 మంది ప్రాదేశిక సభ్యులు ఉంటారని ఎన్నికలు జరిగిన అనంతరం ఎన్నికైన సభ్యులందరూ కలిసి తమలో ఇద్దరిని ప్రసిడె ంట్, వైస్‌ప్రసిడెంట్‌గా ఎన్ను కోవటం జరుగుతుందన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పామిడి సాగునీటి సంఘానికి, ఎద్దులపల్లి జిల్లా పరిష ్ త్ ఉన్నత పాఠశాలలో ఎద్దులపల్లి సాగునీటి సంఘానికి, మైనర్ ఇరిగేషన్ చెరువులైన రామగిరి, పాళ్యం, అనుంపల్లి చెరువులకు ఆయాగ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలల్లో ఎన్నికలను జరిపేందుకు సర్వం సిద్ధం చేశామ న్నారు. ఓటర్ల జాబితాను ఇదివరకే సంబందిత గ్రామాల సచివాల యాల్లో ప్రదర్శిం చామని ఓటర్ల జాబితాలోని ఆయ కట్టుదారుల ందరూ తమ ఓటుహక్కును వినియో గించుకోవా లని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల ను మాత్రమే అనుమతించటం జరుగుతుందని ఎలాంటి అవాంచనీయ సం ఘటనలు తలెత్తకు ండా పోలీసు బందోబస్తు ఉంటుందని తహ శీల్దార్ శ్రీధరమూర్తి వెల్లడించారు.

తహశీల్దార్ శ్రీధరమూర్తి.

గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ - డిఎల్‌డిఓ లలితాభాయి

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై గ్రామ పంచాయితీ కార్యదర్శిలకు, ఏఎన్ఎంలకు, మహిళ పోలీసులకు, వ్యవసాయ సిబ్బందికి, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎల్‌డిఓ లలితాభాయి, డివిజన్ పంచాయితీ అధికారి సుమన జయంతి హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీలకు అందించే నిధుల ను, పారిశుద్ధ్యంతోపాటు డ్రైనేజీ వ్యవస్థ వీధిదీపాల ఏర్పాటు, తాగునీటి వసతి కల్పించ డానికి ప్రత్యేక చొరవ చూపాలని ప్రతి గ్రామ పంచాయితీలో బడ్జెట్‌పై సంబంధిత అధికారులు నివేదికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఈఓఆర్డి వెంకటలక్ష్మమ్మ, ఏఓ నాగభూషణరెడ్డి, సిహెచ్ఓ గంగాధర్, పంచాయితీ కార్యదర్శిలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎల్‌డిఓ లలితాబాయి

శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు

తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూఓగా శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

తాడిపత్రి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా కె. శ్రీనివాసులను నియమిస్తూ ఆ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి ఈ నెల రెండో తేదీ ఉత్తర్వులు జారీ చేశారు. తాడిపత్రి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఫకీరయ్య ఇటీవల పదవీ విరమణ పొందారు. దీంతో గుత్తి ఏఎస్‌డబ్ల్యూఓ రాధికకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఆ స్థానంలోకి నంద్యాల ఏఎస్‌డ బ్ల్యూఓగా పని చేస్తున్న కె. శ్రీనివాసులను తాడిపత్రికు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనపై పలు ఆరోపణలు ఉండటంతో విచారణ చేసి శాఖ పరమైన చర్యల్లో భాగంగా ఇక్కడికి బదిలీ చేశారని తెలిసింది.

సాగునీటి సంఘం అధ్యక్ష ఎన్నికలకు నోటిఫికేషన్

నంబులపూలకుంట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని సాగునీటి సంఘం అధ్యక్ష ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఇన్‌చార్జ్ తహశీల్దారు దేవేంద్ర నాయక్ తెలిపారు. పెడబల్లి రిజర్వాయర్, ధనియాని చెరువు, వంకమద్ది గ్రామాల చెరువుల ఆయకట్టు కింద సాగు చేస్తున్న భూ హక్కు దారులు ఈ ఎన్నికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఈ నెల 14వ తేదిన ఉంటాయన్నారు. పెడబలిల ఆయకట్టు ఎన్నికల అధికారిగా ఇరిగేషన్ ఏఈ మహేష్, వంకమద్దికి వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి, ధనియాని చెరువు ఎన్నికల

పశువుల షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి - డ్వామా పిడి సలీమ్ బాషా

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న పశుల షెడ్ల నిర్మాణానలు వేగవంతం చేయాలని డ్వామా పిడి సలీమ్ బాషా తెలిపారు. గురువారం ఆయన మండల పరిధిలోని ఆకులేడు, లోలూరు, వెస్ట్ నర్సాపురం గ్రామాల్లో చేపడుతున్న పశువుల షెడ్ల నిర్మాణాలను, ఫీల్డ్ చానెల్ పనులను ఎంపిడిఓ నిర్మలా కుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అదే విధంగా కొండల ప్రాంతంలో మొక్కల పెంపకంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఓబులేసు, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

: ఫీల్డ్ ఛానెల్‌ను పరిశీలిస్తున్న డ్వామా పిడి సలీమ్ బాషా

భజన మండలి సభ్యులకు సన్మానం

పామిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

శ్రీరంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ పాండురంగస్వామి దేవాలయం నందు భజన మండలి సభ్యులను గురువారం దేవాలయ కార్యనిర్వాహణాధికారి కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. దేవాలయంలో కార్తీకమాసం భజన మండలి అధ్యక్షులు మురళీసుధీర్ వారి బృందం చేపట్టిన దిండి భజనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈకార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగభూషణ్‌రావు, దేవాలయాల సేవకుడు కవి కే. నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భజన మండలి సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం.

హైందవ శంఖారావం సభను జయప్రదం చేయండి

పామిడి, డిసెంబర్ 12 ప్రభాతవవార్త

విజయవాడలో జనవరి 5న జరుగనున్న హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వహిందూపరిషత్ నాయకులు చౌడయ్య, రవిబాబు, శ్రీనివాసులు, రవి, జోజోడే కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణస్వామి (తగ్గు దేవాలయం) నందు హైందవ శంఖారావం సభ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ గురువారం సామూహిక హిందూ హారతి కార్యక్రమాన్ని నిర్వహించిన వారు అందుకు సంబందించిన కరపత్రాలను ప్రదర్శించారు. హిందూ దేవాలయాల 'సనాతన ధర్మాన్ని' ఉల్లంఘించకుండా కాపాడాలని హైందవ శంఖారావంను చేపడుతున్నట్టు తెలియజేశారు.

హైందవ శంఖారావం కరపత్రాలను ప్రదర్శిస్తున్న దృశ్యం.

రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

- పేదల భూ సమస్యలపై ఎవరైనా దౌర్జన్యం చేసిన ఏ పార్టీ నాయకుడైన చర్యలు తీసుకుంటాం ఎమ్మెల్యే కందికుంట. వెంకటప్రసాద్.

నల్లచెరువు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని జోగన్న పేట పంచాయితీలోని పీ.కొత్తపల్లి గ్రామ సచివాలయం నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల నందు రెవెన్యూ సదస్సు తహసీల్దార్ రవికుమార్ నిర్వహించారు. ఈ ప్రజా వేదికకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట్ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఘన స్వాగతం ఫలికారు. అనంతరం రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. సమస్యలపై అర్జీలు స్వీకరించి భూ సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రెవెన్యూ అధికారులు ప్రతి రోజు రెండు గంటలు ప్రజల సమస్యలపై కేటాయించాలని, ప్రతి గ్రామాన్ని సందర్శించి రేషన్ కార్డు, పెన్షన్లు, హౌసింగ్, రోడ్లు మరమ్మత్తులు, కొరకు సమస్యలు పరిష్కారం చేయాలని, పేద ప్రజల భూ సమస్యలపై ఎవరైనా దౌర్జన్యం చేసిన ఏ పార్టీ నాయకులు, సపోర్టు చేసినా ఉపయోగించ వద్దని రైతుల తమ భూము లకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. అనంతరం ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. వీటిని పరిష్కారానికి చొరవగా తీసుకుంటామని రెవెన్యూ అధికారులకు తెలిపారు.

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అటవీ శాఖ పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో అడవులకు నిప్పు మానవాళికి ముప్పు అని పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివిఎస్ శర్మ, ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, ఈఓఆర్డీ శకుంతల, ఆర్ఐ లక్ష్మీదేవి, ఎంఈఓ తిరుపాల్‌నాయక్, పలువురు అధికారులు, మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి మాబుసాహెబ్, ఎద్దుల అంజినప్ప, సీనియర్ నాయకులు జయరాంరెడ్డి, కిరణ్, గుత్తా ప్రసాద్, సతీష్ నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, నాగిరెడ్డి, డివి. వేణు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే పరిసరాలు బాగుండాలి

ఉన్నత చదువులు చదివి మంచి పేరు తీసుకురావాలి - పట్టణంలోని సంఘీక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

విద్యార్థులతో పాటు నేలపై కూర్చుని వారి సమస్యలు ఏమి ఉన్నాయని, భోజనం, వసతి, గదులు సదుపాయాలు, డ్రైనేజీ సమస్య వాటర్, బాత్రుములు ఇతర సమస్యలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి ఉన్న సమస్యలను సెలవులు ఉన్న రోజు గదులకు మరమ్మత్తులు చేయిస్తామని, మెయిన్ గేటును రెండు రోజుల్లో రెడీ చేయిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ ఉన్న బాత్రుములు రిపేరీ చేయించి, అదనంగా మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం గదులు, బాత్రుములు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. వెంటనే మున్సిపల్ కమీషనర్‌కి చెప్పి ప్రతి రోజు డ్రైనేజీ పరిశుభ్రం చేసేలా ఏర్పాటు చేయాలని, వంట గదిని తనికా చేసి చిన్న గదిలో ఎలా వంట చేస్తున్నారని ఆరా తీశారు. త్వరలోనే ఈసమస్యల న్ని పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.

నేలపై కూర్చొని విద్యార్థుల సమస్యలు వింటున్న ఎంఎల్ఏ అమిలినేని

సిసి రోడ్లు ప్రారంభించిన విప్ కాలవ - రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి

గుమ్మఘట్ట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

రెవెన్యూ సంబంధించిన సమస్యలు పరిష్కార దిశయే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. గుమ్మఘట్ట మండల పరిధిలో కలుగోడు గ్రామంలో గురువారం పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.34లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభానికి కలుగోడు గ్రామానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం ఫలికారు. అనంతరం ఆంజినేయస్వామి దర్శించుకొని నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి తదనంతరం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామంలోని రెవెన్యూకి సంబంధించిన సమ స్యలన్ని ంటికి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నామని, ప్రతి ఒక్కరికి రెవె న్యూ సదస్సు అవసరము ఉన్నందున రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, కన్వీనర్ గిరిమల్లప్ప మండలంలోని జరిగిన అభివృద్ధి పనులు గురించి మాటాడారు. ఈ కార్యక్ర మ ంలో గుమ్మఘట్ట మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, పిఆర్ ఆర్‌డీ జయారాములు, మండల ఇంజినీరింగ్ అధికారి రామశేఖర్, ఇంజనీర్ మైలారప్ప, 75వీరాపురం సర్పం చ్ నాగరాజు, తాజా మాజీ సర్పంచ్లు, ఎంపి టిసిలు, ఇతర అధికారులు, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

కెఎస్ఆర్ హైస్కూల్ టీచర్ శైలజకు షోకాజ్ నోటీసు జారీ

- హెచ్ఎం నారాయణకు కూడా

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సోషియల్ స్కూల్ అసిస్టెంట్ మదమంచి శైలజ వాచ్‌మెన్, ఆయాలుగా పనిచేస్తున్న దళితులను విధుల నుంచి తొలగించ డానికి కులంపేరుతో వేధించడం, విద్యార్థినులతో సొంత పనులు చేయించడం, చెప్పిన పనిచేయకపోవ డంతో విద్యార్థినులను కొట్టడంపై ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యా యి. ఈ కథనాలకు జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. అన ంతపురం డీవైఈవో శ్రీనివాసరావును విచారణ అధికారి నియామించ ్డంతో ఆయన ఈనెల 4న కెఎస్ఆర్ పాఠశాలకు వెళ్లి బాధితులు, విద్యార్థి నులు, మహిళా టీచర్‌ను, హెచ్ఎంను విచారించి నివేదికను ఆ మరుసటి రోజు డీఈ వో ఎం.ప్ర సాద్ బాబుకు అందజేశారు. ఈ నివేదికను డీఈవో క్షుణంగా పరిశీలించగా...ఆ మహిళా టీచర్ వాచ్‌మెన్, ఆయాలను తొలగించడానికి వేధింపులకు గురిచేస్తుందని, కులంపేరుతో దూషిస్తుందని, విద్యార్థి నులతో సొంత పనులు చేయిస్తున్నారన్నది వాస్తవం కావడంతో గురువారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే పర్యవేక్షణ లోపించడంతో హెచ్ఎం నారాయణకు కూడా షోకాజ్ నోటీసు ఇచ్చామని, ఆ నోటీసులకు మూడు రోజుల్లో విచారణ ఇవ్వాలని అందులో పేర్కొన్నామన్నారు. వారిచ్చే వివరణలను బట్టి తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈవో వార్తకు తెలిపారు.

**చర్యలు నుంచి తప్పించుకోవడానికి ఆ మహిళా టీచర్ తీవ్ర ప్రయత్నాలు ఃఃః